# యేసు స్వామికి చిరుకానుక - ఈ స్వీయ కవిత

హెప్సీబా సుంకరి

సర్వోన్నతుడవు - సర్వజ్ఞానివి
సర్వాంతర్యామివి - సార్వభౌముడవు
స్వయంభవుడవు - సర్వాధికారివి - నాయేసుస్వామి
సృష్టికర్తవైన నీకు సర్వం సమర్పించెద - స్వీకరించు ప్రభూ!

సర్వసంపదల్ని వదలి - సాత్వికుడవై వచ్చావు
సకలలోక పాపపరిహారార్థం - సర్వాన్ని ధారపోశావు
సజీవుడవుగా తిరిగిలేచావు - సదాకాలం జీవించుచున్నావు
స్వీయ జీవనగమనాన్ని సమర్పించెద నీకు - స్వీకరించు ప్రభూ!

సర్వలోకపుటంచులకు వెళ్ళి - సర్వజనావళికి సువార్త ప్రకటించమంటివి
సాక్ష్యజీవితం జీవించమంటివి - సహవాసంలో ఎదగమంటివి
సర్వం స్వహాధిపత్యానికి - తలయొగ్గి సిలువమంటివి
సదా నీచిత్తమొనరింప నీదరి చేరితి - స్వీకరించు ప్రభూ!

సార్వకాలికం నీతోనుండ - సర్వ యుగాలు నీతోనేల
సిద్ధపరచుచున్నావు - సువర్ణ సుందర సౌధమాన్ని
సుందరవతి సుదతియైన - సార్వత్రిక సంఘం చేరి
సజీవుడవైన నిన్ను చేర సదావేచి యుండెద - స్వీకరించు ప్రభూ!